# మైక్రో ఫైనాన్స్ పల్స్

సంచిక VIII – ఏప్రిల్ 2021



# విశ్లేషణ అధికారులు


ఈక్విఫాక్స్

కిరణ్ సముద్రాల

వైస్ ప్రెసిడెంట్ - అనలిటిక్స్

kiran.samudrala@equifax.com

శృతి జోషి

అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ - అనలిటిక్స్

shruti.joshi@equifax.com

ఖ్యాతి ఖజురియా –
అసిస్టెంట్ మేనేజర్ –
అనలిటిక్స్

khayati.khajuria@equifax.com

వందనా పాంచాల్

సీనియర్ ఎగ్జిక్యూటివ్ - అనలిటిక్స్

vandana.panchal@equifax.com

సిడ్బి

కైలాష్ చందర్ భాను

చీఫ్ జనరల్ మేనేజర్ - ఈఆర్‌డిఏవి

erdav@sidbi.in

రంగదాస్ ప్రభావతి

డెప్యూటీ జనరల్ మేనేజర్ – ఈఆర్‌డిఏవి
erdav@sidbi.in

రమేష్ కుమార్
అసిస్టెంట్ మేనేజర్ - ఈఆర్‌డిఏవి

rameshk@sidbi.in


మైక్రో ఫైనాన్స్ పల్స్ మునుపటి ఎడిషన్ 12 భారతీయ భాషలలో హిందీ, ఇంగ్లీష్, మణిపురి, తెలుగు, అస్సామీ, తమిళం, గుజరాతీ, బెంగాలీ, పంజాబీ, ఒడియా, మరాఠీ & బోడోలలో ప్రచురించబడినది. మీరు ఈ భాషలలో ఉన్న సంచికలను **https://www.sidbi.in/en/microfinance-pulse-all-edition**. లో పొందవచ్చు.

# విషయ సూచిక


- కార్యనిర్వాహక సారాంశం 04
- సంక్షిప్తాలు & పదకోశం 06
- మైక్రోఫైనాన్స్ పరిరంగం అవలోకనం 07
- రుణ పంపిణీ పోకడలు 10
- పరిరంగం రిస్క్ ప్రొఫైల్ 14
- భౌగోళిక అవగాహన 17
- సమగ్ర రాష్ట్ర ముఖచిత్రం: మహారాష్ట్ర 20
- ఆకాంక్ష జిల్లాలు 25
- అస్సాం రాష్ట్ర అవలోకనం 27



# కార్యనిర్వాహక సారాంశం

# కార్యనిర్వాహక సారాంశం

మైక్రో ఫైనాన్స్ పల్స్ యొక్క 8 వ సంచిక మీకు డిసెంబర్ 31 నాటికి మైక్రో ఫైనాన్స్ పరిశ్రమ యొక్క అవలోకనాన్ని అందిస్తోంది. ఈ మైక్రో ఫైనాన్స్ పల్స్ సంచిక మైక్రోఫైనాన్స్ లో రుణదాతలలో పరిశ్రమ పోకడలను మరియు మైక్రో ఫైనాన్స్ రంగంలో పోకడల రిపోసిటరిలా నిలవడమే కాకుండా భవిష్యత్తులో వీటికి వచ్చే అవకాశాలను కూడా అందిస్తుంది.

మైక్రో ఫైనాన్స్ పరిశ్రమ 2020 క్యాలెండర్ సంవత్సరం చివరిలో 6 కోట్ల ప్రత్యక్ష రుణగ్రహీతల స్థావరానికి చేరుకుంది. డిసెంబర్ 31 నాటికి మైక్రో ఫైనాన్స్ పరిశ్రమ యొక్క పుస్తక పరిమాణం రూ 228,818 కోట్ల దగ్గిర నిలిచింది. డిసెంబర్ 2020 పోర్ట్‌ఫోలియో బకాయిలను డిసెంబర్ 2019 తో పోలిస్తే, 16 శాతం పెరిగాయి. మొత్తం పోర్ట్‌ఫోలియో బకాయిలకు 42 శాతం మరియు క్రియాశీల రుణాలలో 39 శాతం తోడ్పడి బ్యాంకులు ముందంజలో ఉన్నాయి.

బ్యాంకులు COVID పూర్వ స్థాయిల కంటే ఎక్కువ రుణాలను పంపిణీ చేయడం వలన అక్టోబర్, నవంబర్, డిసెంబర్, 2020 (OND'20) త్రైమాసికంలో రుణాల పంపిణీ బాగా పెరిగింది. మునుపటి సంవత్సరం అదే త్రైమాసికంతో పోలిస్తే OND'20 లో రుణ వితరణ 84 శాతం పెరగగా రుణవితరణ చేసిన సంఖ్య 97 శాతం పెరిగింది. OND'20 త్రైమాసికంలో రూ.0 నుండి రూ.10 వేలు టికెట్ పరిమాణంలో సంవత్సరం పై సంవత్సరం వృద్ధిని OND'19 తో పోలిస్తే, అత్యధికంగా 240 శాతం వృద్ధిని నమోదు చేసింది. సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో సగటు టికెట్ పరిమాణం OND'19 నుండి OND'20 కాలంలో 5 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేసింది. పరిశ్రమ 1+ (ఒక రోజు మించిన రుణ అపరాధాలు) అపరాధాలు 2020 డిసెంబర్‌లో 20.68 శాతం వద్ద గరిష్ట స్థాయిని చూపుతున్నాయి. బ్యాంకులు మినహా మిగతా అన్ని రంగాలు రూ.60 వేల మరియు అది మించిన టికెట్ సైజు బకెట్‌లో 90+ (90 రోజులు మించిన రుణ అపరాధాలు) అపరాధభావాన్ని చాలా బాగా నియంత్రించగలిగాయి.

పాన్ ఇండియా పోర్ట్‌ఫోలియోకు టాప్ 5 రాష్ట్రాలు 55 శాతం తోడ్పడతాయి. పోర్ట్‌ఫోలియో లో అత్యుత్తమంగా పశ్చిమ బెంగాల్ అత్యధికంగా 15 శాతం తోడ్పడుతోంది. టాప్ 5 రాష్ట్రాలలో రుణ అపరాధాలని చూస్తే, డిసెంబర్ 2020 నాటికి తమిళనాడులో 90+ (90 రోజులు మించిన రుణ అపరాధాలు) అపరాధాలు అతి తక్కువగా 2.36 శాతం వద్ద నిలిచాయి. రుణ అపరాధాలలో టాప్ 5 రాష్ట్రాలలో చూస్తే, పశ్చిమ బెంగాల్ లో 90+ రుణ అపరాధాలు డిసెంబర్ 2020 నాటికి అత్యధికంగా 8.97 శాతం దగ్గిర నిలిచాయి. ఆకాంక్ష జిల్లాల్లో మొత్తం పోర్ట్‌ఫోలియో బకాయిలు డిసెంబర్ 2020 నాటికి రూ. 28256 కోట్ల దగ్గిర నిలిచాయి. ఇందులో బ్యాంకుల వాటా 42 శాతం దగ్గిర నిలవగా, ఎన్‌బిఎఫ్‌సి-ఎంఎఫ్ఐ లు 36 శాతం వాటాతో రెండవ స్థానంలో నిలిచాయి. ఎన్‌బిఎఫ్‌సి-ఎంఎఫ్ఐలు ఆకాంక్ష జిల్లాలలో అత్యధికంగా 90+ అపరాధాలను కలిగి ఉన్నాయి.

31 డిసెంబర్ 2020 నాటికి, క్రియాశీల రుణాలు మరియు పోర్ట్‌ఫోలియో బకాయిల విషయంలో మహారాష్ట్ర రాజ్యం దేశం మొత్తంలో ఉన్న ఎంఎఫ్ఐ పోర్ట్‌ఫోలియోకు 7 శాతం తోడ్పడడం కొనసాగించింది. మహారాష్ట్ర డిసెంబర్ 2019 నుండి డిసెంబర్ 2020 వరకు సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో 17 శాతం నమోదు చేసింది. ఇతర రుణదాతలతో పోలిస్తే మహారాష్ట్రలో ఎన్‌బిఎఫ్‌సిల సగటు టికెట్ పరిమాణం అత్యధికం. పాన్ ఇండియా రుణ అపరాధాలతో పోలిస్తే మహారాష్ట్రలో 90+ (90 రోజులకి మించి ఉన్న రుణ అపరాధాలు) రుణ అపరాధాలు ఎక్కువ. సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో పాన్ ఇండియా స్థాయిలో రుణ పంపిణీలు 3 శాతం వృద్ధిని చూపిస్తే, మహారాష్ట్రలో పంపిణీ సంఖ్య 11.5 శాతం తగ్గింది.

పోర్ట్ ఫోలియో బకాయిల పరంగా డిసెంబర్ 2019 నుండి డిసెంబర్ 2020 కాలంలో అస్సాం రాష్ట్రం 5 శాతం ప్రతికూల వృద్ధిని సాధించింది. డిసెంబర్ 2019 తో పోలిస్తే అస్సాం రాష్ట్రంలో డిసెంబర్ 2020 లో 90+ రుణ అపరాధాలు అన్ని రంగాలలో పెరిగాయి. అస్సాంలో OND '20లో రుణ సోర్సింగ్ ని OND '19 తో పోలిస్తే 79 శాతం పెరిగింది.

# సంక్షిప్తాలు & పదకోశం

- సగటు టికెట్ పరిమాణం = మొత్తం పంపిణీ / రుణాల సంఖ్య
- Days Past Due (DPD) = డిపిడి - డేస్ పాస్ట్ డ్యూ – రుణ అపరాధ రోజులు
- Live POS or Borrowers or Active Loans = 0 to 179 DPD + New Accounts + Current Accounts = ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు లేదా రుణగ్రహీతలు లేదా క్రియాశీల రుణాలు = 0 నుండి 179 DPD + కొత్త ఖాతాలు + ప్రస్తుత ఖాతాలు
- Micro Finance Institution (MFI) = మైక్రోఫైనాన్స్ సంస్థ
- Portfolio Outstanding (POS) - పోర్ట్‌ఫోలియో బాకీలు / బకాయిలు
- Union Territory (UT) = కేంద్రపాలిత ప్రాంతం
- యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ (AD) – మానవ అభివృద్ధి సూచిక కొన్ని మిశ్రమ సూచికల మీద ఆధారపడి ఉంటుంది. అవి ఆరోగ్యం మరియు పోషకాహారం, విద్య, వ్యవసాయం మరియు నీటి వనరులు, ఆర్థిక చేరిక, నైపుణ్య అభివృద్ధి మరియు ప్రాథమిక మౌలిక సదుపాయాలు. మానవ అభివృద్ధి సూచికని మెరుగుపరచడానికి నీతి ఆయోగ్, భారత ప్రభుత్వం జనవరి, 2018లో 117 జిల్లాలను ఆకాంక్ష జిల్లాలుగా లేదా యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్‌గా గుర్తించింది
- 1-179 = 1 నుండి 179 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 1-29 = 1 నుండి 29 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 30-59 = 30 నుండి 59 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 60-89 = 60 నుండి 89 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 90-179 = 90 నుండి 179 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 30 + రుణ అపరాధం = 30-179 డీపీడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 90 + రుణ అపరాధం = 90-179 డీపీడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు


- OND'19 = అక్టోబర్ 2019 నుండి డిసెంబర్ 2019 వరకు
- JFM'20 = జనవరి 2020 నుండి మార్చి 2020 వరకు
- AMJ'20 = ఏప్రిల్ 2020 నుండి జూన్ 2020 వరకు
- JAS'20 = జులై 2020 నుండి సెప్టెంబర్ 2020 వరకు
- OND'20 = అక్టోబర్ 2020 నుండి డిసెంబర్ 2020 వరకు




# మైక్రోఫైనాన్స్ పరిరంగం సమగ్ర అవలోకనం

# మైక్రో ఫైనాన్స్ పరిశ్రమ స్నాప్ షాట్ –31st డిసెంబర్ 2020 నాటికి

గ్రాఫ్ 01




| డిసెంబర్'20 నాటికి స్నాప్ షాట్ | బ్యాంకులు | చిన్న విత్తీయ బ్యాంకులు | నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రో ఫైనాన్స్ సంస్థలు | నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు | లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలు | పరిశ్రమం మొత్తం |
|---|---|---|---|---|---|---|
| ప్రత్యేక ప్రత్యక్ష రుణగ్రహీతలు (వేలల్లో) | 26,230 | 13,961 | 25,322 | 7,534 | 827 | 73,874 |
| ప్రత్యక్ష రుణాలు (వేలల్లో) | 40,008 | 17,460 | 36,459 | 8,075 | 1,076 | 103,078 |
| పోర్ట్‌ఫోలియో (కోట్లలో) | 96,683 | 38,109 | 73,166 | 18,988 | 1,872 | 228,818 |
| పంపిణీ చేసిన మొత్తం (కోట్లలో) - OND' 20 | 32,395 | 7,741 | 21,043 | 2,427 | 575 | 64,181 |
| సగటు టికెట్ పరిమాణం (రూ)- OND' 20 | 31,955 | 37,481 | 33,177 | 40,906 | 32,519 | 33,227 |
| 30+ రుణ అపరాధం (ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో) | 14.63% | 10.40% | 13.44% | 11.30% | 3.53% | 13.18% |
| 90+ రుణ అపరాధం (ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో) | 4.84% | 4.44% | 6.19% | 2.27% | 1.37% | 4.96% |


పట్టిక -01

- డిసెంబర్ 31 నాటికి మైక్రో ఫైనాన్స్ పరిశ్రమ యొక్క పుస్తక పరిమాణం రూ.228,818 కోట్లు. ఇందులో మొత్తం పోర్ట్‌ఫోలియో బకాయిలకు 42 శాతం మరియు క్రియాశీల రుణాలకు 39 శాతం తోడ్పడటం ద్వారా బ్యాంకులు ముందంజలో ఉన్నాయి.
- OND '20 త్రైమాసికంలో రుణ పంపిణీలలో నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రో ఫైనాన్స్ సంస్థలు 33 శాతం పంపిణీ చేసి రెండవ స్థానంలో నిలిచాయి
- నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీల సగటు టికెట్ పరిమాణం పరి రంగం సగటు టికెట్ పరిమాణం కన్నా 23 శాతం ఎక్కువ
- మైక్రో ఫైనాన్స్ పరిశ్రమతో పోలిస్తే 90+ రుణ అపరాధాలు నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు మరియు లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలలో బాగా నిర్వహించబడుతున్నాయి

గమనిక: మైక్రో ఫైనాన్స్ సంస్థల విభాగంలో ~ 6 కోట్ల ప్రత్యేక ప్రత్యక్ష రుణగ్రహీతలు ఉన్నారు. కస్టమర్లు చిన్న విత్తీయ బ్యాంకులు, బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రో ఫైనాన్స్ సంస్థలలు, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు, మరియు లాభాపేక్ష లేని మైక్రో ఫైనాన్స్ సంస్థలలో బహుళ సంబంధాలు కలిగి ఉండటం వలన, ప్రత్యేక వినియోగదారులు సంఖ్యలో తేడా ఉండవచ్చు.

# మైక్రోఫైనాన్స్ పరిరంగం అవలోకనం

గ్రాఫ్-02




పోర్ట్‌ఫోలియో బాకీలు (కోట్లలో)

| వివరణ | డిసెంబర్'19 | మార్చి'20 | జూన్'20 | సెప్టెంబర్'20 | డిసెంబర్'20 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 78,522 | 81,001 | 91,920 | 93,409 | 96,683 |
| చిన్న విత్తీయ బ్యాంకులు | 34,964 | 38,986 | 39,225 | 42,682 | 38,109 |
| నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రోఫైనాన్స్ సంస్థలు | 62,982 | 72,110 | 71,342 | 70,142 | 73,166 |
| నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు | 18,753 | 18,073 | 19,875 | 19,838 | 18,988 |
| లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలు | 1,599 | 1,679 | 1,842 | 1,772 | 1,872 |
| పరిరంగం మొత్తం | 196,820 | 211,849 | 224,204 | 227,843 | 228,818 |
| త్రైమాసికం పై త్రైమాసికం పెరుగుదల ధర శాతం | - | 8% | 6% | 2% | 0% |

పట్టిక -02

- మైక్రో ఫైనాన్స్ పరిశ్రమ డిసెంబర్ 2019 నుండి 2020 డిసెంబర్ వరకు 16 శాతం పెరిగింది
- బ్యాంకులు డిసెంబర్ 2019 నుండి డిసెంబర్ 2020 వరకు అన్ని రుణదాతల రకాలలో అత్యధికంగా 23 శాతం సంవత్సరం పై సంవత్సరం వృద్ధిని సాధించాయి





# రుణ పంపిణీ పోకడలు

# రుణ పంపిణీ పోకడలు – సంస్థ వారీగా

గ్రాఫ్-03

రుణదాత రకం ద్వారా మార్కెట్ వాటా పోకడలు





పంపిణీ చేసిన రుణాల సంఖ్య (లక్షలలో)

| రుణదాత రకం | OND' 19 | JFM' 20 | AMJ' 20 | JAS' 20 | OND' 20 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 74 | 83 | 14 | 47 | 101 |
| చిన్న విత్తీయ బ్యాంకులు | 30 | 31 | 5 | 12 | 21 |
| నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు - మైక్రోఫైనాన్స్ సంస్థలు | 69 | 71 | 2 | 32 | 63 |
| నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు | 12 | 11 | 1 | 5 | 6 |
| లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలు | 3 | 2 | 1 | 2 | 2 |
| పరిరంగం మొత్తం | 188 | 198 | 23 | 98 | 193 |

పట్టిక-03

- పంపిణీ చేసిన రుణాల సంఖ్య OND'20 లో బాగా పెరిగింది. ఈ పెరుగుదల బ్యాంకులు మహమ్మారి పూర్వ స్థాయిల కంటే ఎక్కువ రుణాలను పంపిణీ చేయడం వలన జరిగింది. నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు - మైక్రోఫైనాన్స్ సంస్థలు మహమ్మారి ముందున్న స్థాయికి చేరుకుంటున్నాయి. నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు మరియు చిన్న విత్తీయ బ్యాంకులు అధిక రుణాలు పంపిణీ చేసినప్పటికీ, JAS'20 తో పోలిస్తే, మహమ్మారి ముందున్న స్థాయికి ఇంకా చేరుకోలేదు.
- OND'20 త్రైమాసికాన్ని మునుపటి సంవత్సరం అదే త్రైమాసికంతో పోలిస్తే, రుణ వితరణ మొత్తం 84 శాతం పెరుగుదల చూపించింది మరియు పంపిణీ చేసిన రుణాల సంఖ్య 97 శాతం పెరిగింది
- OND '20 లో బ్యాంకుల యొక్క మార్కెట్ వాటా రుణ వితరణలో మరియు రుణ వితరణ మొత్తంలో 50 శాతం కంటే ఎక్కువగా నిలిచింది

# పరిరంగం టికెట్ పరిమాణం (సైజ్) పోకడలు




పంపిణీ చేసిన రుణాల సంఖ్య (లక్షలలో )


| టికెట్ సైజ్ | OND' 19 | JFM' 20 | AMJ' 20 | JAS' 20 | OND' 20 | సంవత్సరం పై సంవత్సరం పెరుగుదల ధర (శాతంలో) |
|---|---|---|---|---|---|---|
| 0 నుండి 10 వేల వరకు | 10 | 9 | 2 | 4 | 34 | 240% |
| 10 వేల నుండి 20 వేల వరకు | 12 | 11 | 10 | 15 | 20 | 67% |
| 20 వేల నుండి 30 వేల వరకు | 48 | 46 | 2 | 18 | 32 | -33% |
| 30 వేల నుండి 40 వేల వరకు | 60 | 62 | 3 | 24 | 42 | -30% |
| 40 వేల నుండి 50 వేల వరకు | 29 | 32 | 2 | 18 | 28 | -3% |
| 50 వేల నుండి 60 వేల వరకు | 14 | 19 | 2 | 10 | 18 | 29% |
| 60 వేల పైన | 15 | 19 | 2 | 9 | 19 | 27% |
| మొత్తం | 188 | 198 | 23 | 98 | 193 | 3% |
| త్రైమాసికం పై త్రైమాసికంలో పెరుగుదల ధర (శాతంలో | - | 5% | -88% | 326% | 97% | - |
| దేశం మొత్తంలో సగటు టికెట్ పరిమాణం (రూ.) | 34,904 | 36,842 | 28,640 | 35,620 | 33,227 | -5% |
| త్రైమాసికం పై త్రైమాసికంలో సగటు టికెట్ పరిమాణం పెరుగుదల ధర (శాతంలో) | - | 6% | -22% | 24% | -7% | - |

పట్టిక -04

- OND'20 లో రూ. 0 నుండి రూ.10 వేల టికెట్ సైజ్ రుణాలు సంవత్సరం పై సంవత్సరం వృద్ధిని OND'19 తో పోలిస్తే 240 శాతం అత్యధికమైన వృద్ధిని నమోదు చేసింది.
- అత్యధికమైన రుణాల సంఖ్య రూ. 30 వేల నుండి రూ. 40 వేల టికెట్ సైజ్ కేటగిరి లో నమోదు చేయబడ్డాయి
- సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో సగటు టికెట్ పరిమాణం OND '19 లో రూ. 34,904 నుండి OND '20 లో రూ. 33,227 కి 5 శాతం తగ్గింది

# సగటు టికెట్ సైజ్ పోకడలు

గ్రాఫ్-05




సగటు టికెట్ పరిమాణం (రూ. )

| రుణదాతల రకం | OND' 19 | JFM' 20 | AMJ' 20 | JAS' 20 | OND' 20 | సంవత్సరం పై సవత్సరం వృద్ధి శాతం |
|---|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 40,528 | 43,281 | 31,493 | 38,588 | 31,955 | -21% |
| చిన్న విత్తీయ బ్యాంకులు | 34,551 | 34,615 | 25,450 | 33,032 | 37,481 | 8% |
| నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు - మైక్రోఫైనాన్స్ సంస్థలు | 28,941 | 30,485 | 28,339 | 32,855 | 33,177 | 15% |
| నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు | 36,252 | 37,776 | 19,627 | 33,940 | 40,906 | 13% |
| లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలు | 30,230 | 26,883 | 13,149 | 29,670 | 32,519 | 8% |
| దేశం మొత్తం | 34,904 | 36,842 | 28,640 | 35,620 | 33,227 | -5% |

పట్టిక -05

- OND'20 నాటికి నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీ ల యొక్క సగటు టికెట్ పరిమాణం అన్ని రుణదాతలలో అత్యధికంగా నిలిచింది
- బ్యాంకులు OND '19 నుండి OND '20 వరకు 21 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేశాయి
- నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీ-మైక్రో ఫైనాన్స్ సంస్థలు సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో OND '19 నుండి OND '20 వరకు 15 శాతం అత్యధిక వృద్ధిని సాధించాయి




# పరిరంగం రిస్క్ ప్రొఫైల్

# రుణ అపరాధం పోకడలు

గ్రాఫ్-06

రోజుల వారీగా రుణ అపరాధం




రోజుల వారీగా రుణ అపరాధం

| త్రైమాసికం నివేదన | 1-29 రోజుల అపరాధం | 30-59 రోజుల అపరాధం | 60-89 రోజుల అపరాధం | 90-179 రోజుల అపరాధం | 1-179 రోజుల అపరాధం |
|---|---|---|---|---|---|
| Dec' 19 | 1.27% | 0.60% | 0.30% | 0.51% | 2.69% |
| Mar' 20 | 2.06% | 0.50% | 0.42% | 0.86% | 3.84% |
| Jun' 20 | 1.30% | 1.03% | 0.43% | 0.43% | 3.20% |
| Sep' 20 | 15.35% | 3.47% | 0.39% | 0.63% | 19.83% |
| Dec' 20 | 7.50% | 4.73% | 3.49% | 4.96% | 20.68% |


పట్టిక -06

- పరిశ్రమ 1+ (ఒక రోజు మించిన రుణ అపరాధాలు) అపరాధాలు డిసెంబర్, 2020 లో 20.68 శాతం వద్ద గరిష్ట స్థాయిని చూపుతున్నాయి.
- 1-29 రోజుల గడువు మించిన రుణ అపరాధాలు డిసెంబర్ 2020 లో అత్యధిక రుణ అపరాధాలని కలిగి ఉంది. కాని సెప్టెంబర్ 2020 తో పోలిస్తే ఇది సగానికి తగ్గింది. దీనికి కారణం అపరాధ ఖాతాలను అధిక రుణ అపరాధాల రోజుల బకెట్లకు మార్చడం వల్ల కావచ్చు

గమనిక: రుణ అపరాధాలు పోర్ట్ ఫోలియో బకాయిలని ఆధారంగా చేసుకుని లెక్కించిడమైనది

# డిసెంబర్ 31, 2020 నాటికి 90+ రోజుల రుణ అపరాధాలు

గ్రాఫ్-07




| రుణదాత రకం | 0K-10K | 10K-20K | 20K-30K | 30K-40K | 40K-50K | 50K-60K | 60K Plus |
|---|---|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 0.36% | 2.32% | 3.87% | 3.03% | 2.27% | 3.34% | 7.74% |
| చిన్న విత్తీయ బ్యాంకులు | 1.39% | 3.40% | 7.91% | 4.90% | 3.86% | 3.30% | 2.86% |
| నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు - మైక్రోఫైనాన్స్ సంస్థలు | 4.29% | 7.26% | 7.93% | 6.72% | 6.45% | 5.34% | 2.61% |
| నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు | 30.37% | 9.47% | 4.41% | 3.00% | 0.85% | 1.46% | 1.40% |
| లాభాపేక్ష లేని మైక్రో ఫైనాన్స్ సంస్థలు | 1.28% | 2.12% | 4.48% | 1.32% | 1.71% | 0.83% | 0.52% |

పట్టిక-07


- రుణదాతల పోర్ట్ ఫోలియో లో ఉన్న రుణ అపరాధాలని మరియు సగటు టికెట్ పరిమాణం ప్రకారం విశ్లేషణ చేయడం జరిగినది. ఈ విశ్లేషణలో వెలువబడిన విషయం ఏమిటంటే, నాన్ బ్యాంకింగ్ విత్తీయ కంపెనీలు- మైక్రో ఫైనాన్స్ సంస్థలు 90+ రుణ అపరాధాలను అత్యధికంగా కలిగి ఉన్నాయి మరియు ఈ రుణ అపరాధాలు అన్ని టికెట్ పరిమాణాలలో కనపడుతున్నాయి. కాని నాన్ బ్యాంకింగ్ విత్తీయ కంపెనీలలో 90+ రుణ అపరాధాలు అతి తక్కువగా నిలిచాయి మరియు ఈ అపరాధాలు ఎక్కువగా చిన్న టికెట్ పరిమాణాలలో (రూ. 0 నుండి 10 వేల వరకు మరియు రూ. 10 వేల నుండి 20 వేల బక్కెట్లలో) కేంద్రీకృతమై ఉన్నాయి.
- బ్యాంకులు మినహా మిగతా అన్ని రుణదాతలు రూ. 60 వేల పైన టికెట్ సైజు బకెట్‌లో 90+ రుణ అపరాధాన్ని బాగా నిర్వహించారు.

గమనిక: రుణ అపరాధాలు పోర్ట్ ఫోలియో బకాయిలని ఆధారంగా చేసుకుని లెక్కించబడ్డమైనది.




# భౌగోళిక వ్యాప్తి

# డిసెంబర్ 31, 2020 నాటికి రాష్ట్రం / కేంద్ర పాలిత ప్రాంతం ప్రకారం పోర్ట్ ఫోలియో





- మొత్తం దేశంలో  పోర్ట్ ఫోలియో బకాయిలు డిసెంబర్, 2020 నాటికి రూ. 228,818 కోట్లు
- టాప్ 5 రాష్టలు దేశం మొత్తంలో పోర్ట్ ఫోలియో లో 55 శాతం సహకారం అందిచాయు (వెస్ట్ బెంగాల్, తమిళ నాడు, బీహార్, కర్ణాటక మరియు మహారాష్ట్ర)
- మెజారిటీ భారత రాష్ట్రాలలో  పోర్ట్‌ఫోలియో బాకీలు రూ.5,000 కోట్ల కన్నా ఎక్కువ
- వెస్ట్ బెంగాల్ అత్యధికంగా మొత్తం పోర్ట్ ఫోలియో బకాయిలలో 15 శాతం సహకారాన్ని అందిస్తోంది

# డిసెంబర్, 2020 నాటికి రాష్ట్ర / కేంద్రపాలిత ప్రాంతం వారీగా 90+ గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాలు




- డిసెంబర్, 2020 నాటికి మొత్తం దేశంలో 90+ రోజుల రుణ అపరాధాలు 4.96 శాతం దగ్గర నిలిచాయి
- డిసెంబర్, 2020 నాటికి, టాప్ 5 రాష్ట్రాలలో తమిళ నాడు అతి తక్కువ 90+ రోజుల 2.36 శాతం రుణ అపరాధాలని నమోదు చేసింది
- డిసెంబర్, 2020 నాటికి టాప్ 5 రాష్ట్రాలలో 90+ రోజుల రుణ అపరాధాలు అత్యధికంగా 8.97 శాతం దగ్గర నిలిచాయి


గమనిక: రుణ అపరాధాలు పోర్ట్ ఫోలియో బకాయిలని ఆధారంగా చేసుకుని లెక్కించడమైనది




# సమగ్ర రాష్ట్ర ప్రొఫైల్ : మహారాష్ట్ర

# మహారాష్ట్ర :రాష్ట్ర వీక్షణ

గ్రాఫ్-08




| డిసెంబర్ 2020 నాటికి మహారాష్ట్ర రాష్ట్ర వీక్షణ | బ్యాంకులు | చిన్న విత్తీయ బ్యాంకులు | నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రోఫైనాన్స్ సంస్థలు | నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు | లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలు | పరిధిరంగం |
|---|---|---|---|---|---|---|
| క్రియాశీల రుణాలు (వేలల్లో) | 2,793 | 1,565 | 2,988 | 364 | 19 | 7,729 |
| పోర్ట్ ఫోలియో బకాయిలు (కోట్లలో) | 5,675 | 3,306 | 6,402 | 800 | 49 | 16,232 |
| పోర్ట్ ఫోలియో బకాయిల్లో మార్కెట్ వాటా | 35% | 20% | 39% | 5% | 1% | 100% |
| వితరణ సొమ్ము (కోట్లలో) – OND'20 | 2,013 | 667 | 1,869 | 74 | 5 | 4,628 |
| సగటు టికెట్ సైజ్ (రూ.) – OND'20 | 27,676 | 32,643 | 38,697 | 40,474 | 37,186 | 32,265 |
| పోర్ట్ ఫోలియో బకాయిలలో 30+ రుణ అపరాధాల వాటా | 16.30% | 19.39% | 17.54% | 22.59% | 43.41% | 17.81% |
| పోర్ట్ ఫోలియో బకాయిలలో 90+ రుణ అపరాధాల వాటా | 5.39% | 10.59% | 9.66% | 2.85% | 12.46% | 8.03% |

పట్టిక-08

- డిసెంబర్ 31, 2020 నాటికి మహారాష్ట్ర రాష్ట్రం , క్రియాశీల రుణాలు మరియు పోర్ట్‌ఫోలియో బకాయిల విషయంలో దేశం మొత్తం పోర్ట్ ఫోలియోలో 7 శాతం తోడ్పడింది
- పోర్ట్ ఫోలియో బకాయిలలో నాన్ బ్యాంకింగ్ విత్తీయ కంపెనీలు-మైక్రో ఫైనాన్స్ సంస్థలు 39 శాతం తోడ్పడతాయి
- నాన్ బ్యాంకింగ్ విత్తీయ కంపెనీలలో సగటు టికెట్ పరిమాణాన్ని మిగిలిన రుణదాతలతో పోలిస్తే, అత్యధికంగా నిలిచింది
- నాన్ బ్యాంకింగ్ విత్తీయ సంస్థలను మిగిలిన రుణ దాతలతో పోలిస్తే, మహారాష్ట్ర రాష్ట్రంలో అవి 90+ రుణ అపరాధాలని చాలా బాగా నిర్వహించాయి

# మహారాష్ట్ర : రుణ పంపిణీ పోకడలు

రుణాల సంఖ్య (వేలల్లో)


| టికెట్ సైజ్ | OND‘ 19 | JFM‘ 20 | AMJ' 20 | JAS' 20 | OND’ 20 |
|---|---|---|---|---|---|
| 0 - 10 | 106 | 74 | 6 | 31 | 258 |
| 10 - 20 | 154 | 135 | 75 | 145 | 143 |
| 20 – 30 | 495 | 486 | 13 | 130 | 315 |
| 30 – 40 | 478 | 486 | 14 | 130 | 235 |
| 40 – 50 | 187 | 223 | 6 | 95 | 165 |
| 50 - 60 | 132 | 154 | 6 | 62 | 151 |
| 60 వేల పైన | 69 | 89 | 5 | 51 | 167 |
| మొత్తం | 1,621 | 1,647 | 125 | 644 | 1,434 |

పట్టిక -09

- సంవత్సరం పై సంవత్సరం ఆధారంగా, మొత్తం దేశంలో రుణ వితరణ సంఖ్య సంవత్సరం పై సంవతరం వృద్ధిలో 3 శాతం పరగగా, మహారాష్ట్రలో ఈ సంఖ్య 11.5 శాతం తగ్గింది
- సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో OND’ 19 నుండి OND’ 20 కాలంలో 142 శాతం 60 వేలు పైన ఉన్న టికెట్ సైజ్ బక్కెట్లల్లో నమోదు చేయబడింది

# మహారాష్ట్ర : పోర్ట్ ఫోలియో పోకడలు


గ్రాఫ్-09




- మహారాష్ట్ర రాష్ట్రం సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో డిసెంబర్, 2019 నుండి డిసెంబర్, 2020 కు 17 శాతం వృద్ధిని నమోదు చేసింది
- బ్యాంకులు మెల్లిగా మహమ్మారి కాలం నుండి కొలుకుంటున్నాయి మరియు బ్యాంకులు సెప్టెంబర్, 2020 పై డిసెంబర్, 2020 త్రైమాసికంలో 2 శాతం వృద్ధిని నమోదు చేశాయి. కాని చిన్న విత్తీయ బ్యాంకులు ఇదే కాలంలో 15 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేశాయి
- మహారాష్ట్ర రాష్ట్రంలో నాన్ బ్యాంకింగ్ విత్తీయ కంపెనీలు – మైక్రో ఫైనాన్స్ సంస్థల మార్కెట్ వాటా అన్నీ త్రైమాసికాలలో అత్యధికంగా నమోదు అయ్యింది.

# మహారాష్ట్ర : 90+ రుణ అపరాధాల పోకడలు

గ్రాఫ్ -10




- డిసెంబర్, 2020 త్రైమాసికాన్ని మిగతా త్రైమాసికలతో పోలిస్తే 90+ రుణ అపరాధాలు అన్నీ రుణ దాతలలో అధికంగా నిలిచాయి
- డిసెంబర్, 2020లో లాభాపేక్ష లేని మైక్రో ఫైనాన్స్ సంస్థలు 12.46 శాతం అత్యధిక రుణ అపరాధాలని చూశాయి


గమనిక: రుణ అపరాధాలు పోర్ట్ ఫోలియో బకాయిలని ఆధారంగా చేసుకుని లెక్కించిడమైనది


New Delhi
Jodhpur
Jaipur
Agra
Kanpur
NEPAL
Kathmandu
INDIA
Ganges
Varanasi
Bhopal
Nagpur
Kolkata
(Calcutta)


# ఆకాంక్ష జిల్లాలు

# ఆకాంక్ష జిల్లాలు - డిసెంబర్, 2020 అవలోకనం

గ్రాఫ్-11




గ్రాఫ్ -12




| ఆకాంక్ష జిల్లాల వృద్ధి వివరాలు | డిసెంబర్ 2017 | డిసెంబర్ 2020 | వృద్ధి శాతం |
|---|---|---|---|
| క్రియాశీల కస్టమర్ ప్రవేశం (వేలల్లో) | 4,155 | 7,900 | 90% |
| వితరణ సొమ్ము (కోట్లలో) | 14,374 * | 23,914 ** | 66% |
| క్రియాశీల రుణాలు (వేలల్లో) | 6,925 | 13,299 | 92% |
| పోర్ట్ ఫోలియో బకాయిలు (కోట్లలో) | 11,175 | 28,256 | 153% |
| 30+ రుణ అపరాధాలు | 1.54% | 12.17% | - |

పట్టిక -10

- డిసెంబర్, 2020 నాటికి ఆకాంక్ష జిల్లాల మొత్తం పోర్ట్ ఫోలియో బకాయిలు రూ.28,256 కోట్ల దగ్గర నిలిచింది, ఇందులో బ్యాంకుల వాటా 42 శాతం, నాన్ బ్యాంకింగ్ విత్తీయ కంపెనీల-మైక్రో ఫైనాన్స్ సంస్థల వాటా 36 శాతం దగ్గర నిలిచింది
- నాన్ బ్యాంకింగ్ విత్తీయ కంపెనీల-మైక్రో ఫైనాన్స్ సంస్థలు ఆకాంక్ష జిల్లాలలో అత్యధిక 90+ రుణ అపరాధాలు నమోదు చేశాయి
- డిసెంబర్, 2017 పై డిసెంబర్, 2020 కి పోర్ట్ ఫోలియో బకాయిలు 153 శాతం పెరగగా, రుణ వితరణ 66 శాతం వృద్ధి చూపించింది

గమనిక: *రుణ వితరణ జనవరి 2017 నుండి డిసెంబర్, 2017 వరకు

**రుణ వితరణ జనవరి 2020 నుండి డిసెంబర్, 2020 వరకు / రుణ అపరాధాలు పోర్ట్ ఫోలియో బకాయిలని ఆధారంగా చేసుకుని లెక్కించబడమైనది

EQUIFAX

sidbi




# అస్సాం రాష్ట్ర అవలోకనం

# అస్సాం రాష్ట్ర అవలోకనం – డిసెంబర్, 2019 మరియు డిసెంబర్ 2020 నాటికి

గ్రాఫ్ -13


పోర్ట్ ఫోలియో బకాయిలు మరియు 90+ రుణ అపరాధాలు




- సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో బ్యాంకులు డిసెంబర్, 2020 ని డిసెంబర్, 2019 తో పోలిస్తే 5 శాతం వృద్ధిని నమోదు చేశాయి
- డిసెంబర్, 2020 ని డిసెంబర్, 2019 తో పోలిస్తే అస్సాం రాష్ట్ర మొత్తం పోర్ట్ ఫోలియో బకాయిలలో బ్యాంకుల సహకారం అత్యధికంగా నిలిచింది
- డిసెంబర్, 2019 తో పోలిస్తే, డిసెంబర్, 2020 లో 90+ రుణ అపరాధాలు అన్నీ రుణ దాతలలో పెరిగాయి
- డిసెంబర్, 2020 కి 90+ రుణ అపరాధాలు ఎక్కువ నమోదు అయ్యాయి. ఇది దేశం మొత్తం 90+ రుణ అపరాధాల కన్నా ఎక్కువ

# అస్సాం– సోర్సింగ్ పోకడలు

గ్రాఫ్ -14




బ్యాంకులు చిన్న విత్తీయ బ్యాంకులు నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రోఫైనాన్స్ సంస్థలు నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలు

సగటు టికెట్ పరిమాణం (రూ. లో )

| రుణ దాత రకం | OND' 19 | OND' 20 | సంవత్సరం పై సంవత్సరం వృద్ధి శాతం |
|---|---|---|---|
| బ్యాంకులు | 62,034 | 31,368 | -49% |
| చిన్న విత్తీయ బ్యాంకులు | 39,932 | 40,898 | 2% |
| నాన్ బ్యాంకింగ్ విత్తీయ కంపెనీలు – మైక్రో ఫైనాన్స్ సంస్థలు | 30,734 | 25,975 | -15% |
| నాన్ బ్యాంకింగ్ విత్తీయ కంపెనీలు | 32,989 | 40,733 | 23% |
| అస్సాం రాష్ట్ర మొత్తంలో సగటు టికెట్ పరిమాణం | 48,524 | 30,259 | -38% |

పట్టిక -11

- మొత్తం రుణ సోర్సింగ్ from OND' 19 నుండి OND' 20 కు 79 శాతం పెరిగింది
- అస్సాం రాష్ట్రం మొత్తంలో సగటు టికెట్ పరిమాణం OND' 19 లో రూ. 48,524 నుండి OND' 20 లో రూ. 30,259 కి తగ్గింది

## సిడ్బి గురించి

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారతీయ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు) 1990 లో పార్లమెంటు చట్టం ప్రకారం స్థాపించబడినది. సిడ్బి సూక్ష్మ, చిన్న (MSME రంగం) మరియు మధ్య తరహా పరిశ్రమల ప్రమోషన్, ఫైనాన్సింగ్ మరియు అభివృద్ధి అనే మూడు ముఖ్య విషయాలను అమలు చేయడానికి మరియు ఇలాంటి కార్యకలాపాల్లో నిమగ్నమైన ఇతర సంస్థలతో సమన్వయం చేయడానికి ప్రధాన ఆర్థిక సంస్థగా ఆదేశించబడినది. గత 30 సంవత్సరాలుగా, సిడ్బి వివిధ ఆర్థిక మరియు అభివృద్ధి చర్యల ద్వారా, సమాజంలోని వివిధ వర్గాలలోని ప్రజల జీవితాలపై, MSME రంగం మొత్తంలో సంస్థలను ప్రభావితం చేసింనది. ఇదే కాకుండా, సిడ్బి MSME పర్యావరణ వ్యవస్థలో అనేక విశ్వసనీయ సంస్థలతో ఒడంబడిక చేసి, ఈ రంగం అభివృద్ధికి సహాయ పడుతోంది.

విజన్ 2.0 లో భాగంగా, MSME రంగంలో ఉన్న సమాచార అసమానతను పరిష్కరించడానికి సిడ్బి వివిధ కార్యక్రమాలకు నాయకత్వం వహించింది. ఈ దిశలో, మైక్రోఫైనాన్స్ పల్స్ కాకుండా, (1) MSMEల యొక్క అవసరాలు, పనితీరు, చెప్పే MSME పల్స్ మరియు (2) MSE యొక్క మనోభావాలు మరియు ఆకాంక్షలను అంచనా వేయడానికి, పరిరంగం స్పాట్ లైట్లు, పరిరంగం రంగాల సమగ్ర నివేదిక కొరకు (CRISIDEX) క్రిసిడెక్స్ మరియు (3) ఫింటెక్ రుణ విభాగంలో క్రెడిట్ డాటా పై అంతరదృష్టి కొరకు FINTECH PULSE కు నాయకత్వం వహించింది.

## మైక్రోఫైనాన్స్ రంగంలో సిడ్బి

మన దేశ ఫైనాన్స్ అంతర్గ్రాహ్య అజెండాలో మైక్రోఫైనాన్స్ ను కూడా కలపడానికి / పెంచడానికి మరియు మద్దతు ఇవ్వడానికి, సిడ్బి మార్గదర్శక పాత్ర పోషించింది. మైక్రోఫైనాన్స్ రంగం లో, మార్చి, 2020 నాటికి బ్యాంక్ 100 MFI లకు 19,871 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. సిడ్బి MFI లకు ఋణం మరియు ఈక్విటీ మద్దతు ఇవ్వడమే కాకుండా, ఈ సంస్థలలో సామర్థ్యాన్ని పెంపొందించే మద్దతుతో పాటు సమ్మతి అంచనా సాధనలు (కంప్లైయెన్స్ అసెస్మెంట్ టూల్స్) కూడా ఏర్పరిచి ఏకీకృతమైన పాలన సంస్కృతిని స్థాపించింది. MFI పరిశ్రమలను ప్రారంభం నుండి పూర్తి స్థాయి పరిశ్రమలగా పరివర్తించడానికి హ్యాండ్‌హోల్డింగ్ మాత్రమే కాకుండా, సిడ్బి 8 భాగస్వామి MFI లను చిన్న విత్తీయ బ్యాంకులగా మరియు యూనివర్సల్ బ్యాంకులగా పరివర్తన చేయడానికి దోహదపడింది. ఒక గణనీయమైన విజయం ఏమిటంటే, MFI ఋణాలలో చిన్న రుణాలను నేరుగా సిడ్బి నుండి (భాగ్యస్వామ్య ఏర్పాట్ల ద్వారా) అందుబాటులో ఉంచడం మరియు మార్కెట్ కన్నా తక్కువ వడ్డీ రేట్లలో అందించడం జరిగినది. ఈ దిశలో ఒక కొత్త అంకురార్పణం - ప్రయాస్ ద్వారా సిడ్బి భాగస్వామ్య ఏర్పాట్ల ద్వారా, పరిరంగం చిట్టాలో దిగువలో ఉన్న చిన్న రుణగ్రహీతలకు 0.50 లక్షల నుండి 5 లక్షల మధ్యలో చిన్న టికెట్ సైజు రుణాలను మార్కెట్ రేట్ల కంటే తక్కువ రేట్లలో అందించడం జరిగినది. .

## ఈక్విఫాక్స్ గురించి

ఈక్విఫాక్స్ విశ్వంలో సమాచారానికి సంబంధించిన పరిష్కారం కోసం స్థాపించబడిన సంస్థ. ఈ సంస్థ ప్రత్యేకమైన డాటా, వినూత్న విశ్లేషణలు, సాంకేతికత మరియు పరిరంగమ నైపుణ్యంను ఉపయోగించి జ్ఞానాన్ని అంతర్దృష్టిగా మార్చడానికి ప్రయత్నిస్తుంది. ఈ అంతర్దృష్టి వ్యాపారం మరియు వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది.

ఈక్విఫాక్స్ ప్రధాన కార్యాలయం అట్లాంటా లో ఉంది, మరియు ఈ సంస్థ 24 దేశాలలో పెట్టుబడులు పెట్టి లేదా కార్యాలయాలు కలిగి ఉంది. ఈ దేశాలు, ఉత్తర అమెరికా, మధ్య మరియు దక్షిణ అమెరికా, యూరోప్ మరియు ఆసియా పసిఫిక్ ప్రాంతం. ఈ సంస్థ స్టాండర్డ్ & పూర్స్ (ఎస్ & పి) 500® సూచిక మరియు దాని సాధారణ స్టాక్‌లో సభ్యుడుగా, మరియు న్యూయార్క్ స్టాక్ ఎక్స్చేంజ్ (NYSE) లో EFX చిహ్నం క్రింద వర్తకం చేయబడింది. ఈక్విఫాక్స్ లో ప్రపంచవ్యాప్తంగా 11,000 మంది ఉద్యోగులు ఉన్నారు. క్రెడిట్ పరిశ్రమలో 120 సంవత్సరాలకు పైగా ప్రపంచ వారసత్వంతో, 2010 లో, ఈక్విఫాక్స్ భారత మార్కెట్లో ఉనికిని నెలకొల్పి, సిఐసిగా (CIC – Credit Information Company) పనిచేయడానికి ఆర్బిఐ (RBI) లైసెన్స్ పొందింది. గత 9 సంవత్సరాల్లో, ఈ క్రెడిట్ బ్యూరో 4000+ సభ్యులతో (బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు, ఎంఎఫ్‌ఐలు సహా) వృద్ధి చెందింది. ఈ సభ్యులు రుణాలు తీసుకున్న మిలియన్ల జనాభా మరియు తిరిగి చెల్లించే సమాచారంపై డేటాను ఈక్విఫాక్స్ కు అందిస్తారు. 2014 లో, ఈక్విఫాక్స్ ఒక విశ్లేషణాత్మక సంస్థను స్వాధీనం చేసుకోవడం ద్వారా భారతదేశంలో తన అడుగుజాడలను మరింత పెంచుకుంది. ఈక్విఫాక్స్ అనలిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో ఈక్విఫాక్స్ యొక్క పూర్తిగా యాజమాన్యంలో ఉన్న విశ్లేషణ సంస్థ. ఇది అసమానమైన అనుకూలీకరించిన విశ్లేషణలను అందించడమే కాకుండా, వ్యాపారాల పనితీరు మరియు వినియోగదారుల జీవితాలు రెండింటినీ సుసంపన్నం చేసే పరిష్కారాలు అందిస్తుంది

## నిరాకరణ

మైక్రోఫైనాన్స్ పల్స్ (రిపోర్ట్) ను ఈక్విఫాక్స్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఈక్విఫాక్స్) తయారు చేస్తుంది. నివేదికను యాక్సెస్ చేయడం మరియు ఉపయోగించడం ద్వారా, అటువంటి ఉపయోగం ఈ నిరాకరణకు లోబడి ఉంటుందని వినియోగదారులు అంగీకరిస్తున్నారు మరియు ఒప్పుకుంటున్నారు. ఈ నివేదిక సెప్టెంబర్ 2020 నాటికి మైక్రోఫైనాన్స్ సంస్థల ద్వారా మరియు ఈక్విఫాక్స్ సభ్యులు గణనీయంగా అందించబడిన సమాచారం పై ఆధారపడి ఉంది. ఈక్విఫాక్స్ ఈ రిపోర్ట్ తయారీలో సహేతుకమైన జాగ్రత్త తీసుకుంటుంది కానీ, సమర్పించిన సరికాని లేదా సరిపోని సమాచారం వల్ల కలిగే ఖచ్చితత్వం, లోపాలు మరియు / లేదా లోపాలకు ఈక్విఫాక్స్ బాధ్యత వహించదు. ఈక్విఫాక్స్ రిపోర్ట్ మరియు / లేదా దానిలోని సమాచారం యొక్క సమర్థత లేదా పరిపూర్ణతకు హామీ ఇవ్వదు. ఏదైనా నిర్దిష్ట ప్రయోజనం కోసం అనుకూలత లేదా రిపోర్ట్‌పై ఏదైనా ప్రాప్యత లేదా ఆధారపడటానికి ఈక్విఫాక్స్ బాధ్యత వహించదు మరియు ఈక్విఫాక్స్ అన్నింటినీ స్పష్టంగా నిరాకరిస్తుంది. ఈ రిపోర్ట్ లో ఈక్విఫాక్స్– 1) అప్పు ఇవ్వాలా / ఇవ్వకూడదా అని మరియు 2) సంబంధిత వ్యక్తి / సంస్థతో ఏదైనా ఆర్థిక లావాదేవీల్లోకి ప్రవేశించాలా ప్రవేశించకూడదా అనే విషయాల పై ఎటువంటి సిఫారిసు / అంగీకారం ఇవ్వడం లేదు. నివేదికలో ఉన్న సమాచారం సలహాలను కలిగి ఉండదు మరియు వినియోగదారు ఈ నివేదికలో ఉన్న సమాచారం ఆధారంగా ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు దానిలో వివేకం ఉన్న అన్ని విషయాలలో అవసరమైన విశ్లేషణలు నిర్వహించాలి. ఈ రిపోర్ట్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ (రెగ్యులేషన్) చట్టం 2005, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ రెగ్యులేషన్స్, 2006, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు నియమాలు, 2006 లో ఉన్న నిబంధనల ద్వారా నిర్వహించబడుతుంది. ముందస్తు అనుమతి లేకుండా నివేదికలోని ఏ భాగాన్ని కాపీ చేయకూడదు, పంపిణీ చేయకూడదు, ప్రచురించకూడదు.

గమనిక : ఈ తెలుగు అనువాదంలో ఏదైన అస్పష్టత / వ్యత్యాసం ఉంటే, ఇంగ్లీష్ / హిందీ ఎడిషన్ సందర్శించండి. ఇంగ్లీష్ / హిందీ వెర్షన్‌లోని సంబంధిత కంటెంట్ / సందర్భం ప్రబలంగా ఉంటుంది.
Note-In case of any ambiguity/discrepancy in the translated contents in vernacular (vis a vis English / Hindi edition), the respective content/context in English / Hindi version will prevail

## సంప్రదింపు వివరాలు


**ఈక్విఫాక్స్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్**

నో.931, 3 వ అంతస్తు, బిల్డింగ్ నం. 9,
సొలిటైర్ కార్పరేట్ పార్క్ అంధేరి ఘటకోపర లింకు రోడ్డు,
అంధేరి (ఈస్ట్), ముంబై – 400 093

టోల్ ఫ్రీ నం. 1800 2093247 ecissupport@equifax.com

**స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్వావలంబన భవన్ , ప్లాట్ నం. సీ-11, 'జి ' బ్లాక్, బాంద్రా కుర్ల కాంప్లెక్స్
బాంద్రా (ఈస్ట్)
ముంబై - 400 051 మహారాష్ట్ర

టోల్ ఫ్రీ నం. : 1800 226753 www.sidbi.in/en


Copyright © 2021, Equifax Inc., Atlanta, Georgia. All rights reserved. Equifax is a registered trademarks of Equifax Inc.